# తెరవెనక

ఆవ్వేళ అందరికంటె ఆలస్యంగా వొచ్చాడు నారాయణ చెరువుక చివరి వేపచెట్టుదగ్గరికి. అతన్ని చూడగానే మిత్రులందరూ ఆశ్చర్యపోం నారు—ఏం లేదు, అతను వేసుకొన్న గుడ్డలు, సువాసననూ నె చూసి. అ చాలా ఖరీదైనవి. నారాయణని తెలిసినప్పటినించీ వాళ్ళు అతనిమీద అం విలువదుస్తులు చూడలేదు.

అతను నవ్వుతో వొచ్చి కూచున్నాడు వాళ్లమధ్య.

"క్షమించాలిరా. కొస్తాలిస్యమయింది వీటివల్ల" అని గుడ్డలవే పొ సారి చూచుకున్నాడు.

"ఎక్కడివిరా యివి నీకు? యెవడిజేబు కొట్టావు వీటికోసం ?" అన్నాడు సాంబమూర్తి.

"జేబా? వొరేయ్ సాంబాయ్..."

"కాకపోతే—నీ జన్మలో కొన్నావుట్రా యింత మంచి గుడ్డలు నువ్వు నిన్న నీ వెధవముంజుగుడ్డలూ నువ్వూ తయారాయె! ఎట్లా తెల్లారేప్పటి సంపాయించావు యింతడబ్బు?" అన్నాడు రంగారావు సిగరెట్టు తీవ్రింగా లాగి.

"వూరుకోండిరా వెధవలూ, వాణ్ని చంపుతున్నారు మీరు. ఇంట యామన్నా అమ్మకొని కొన్నాడేమో ? అవునటోయ్ నారాయణా !" అన్నాడు జగన్నాథం.

"కాదుకాదు. నిన్నరాత్రి..." అంటున్నాడు నారాయణ.

"ఓ. బస్. బస్. ఇంకొద్దు. నాకు తెలుసు. ఏ ప్రియురాలో నీ క కతను తెల్లవార్లూ మెచ్చుకొని, తెల్లారకట్ట పోతూపోతూ, నీకు తెలియ కుండానే నీజేబులో డబ్బుపెడితే...అవునా...ఆహా! ఏం అదృష్టం" అ మూర్ఛలు పోతున్నాడు, సంతోషంతో నోటివెంట నురగలు కక్కుస్తున్నాడ మన్నారు.

"వొరేయ్. నేను చెప్పేది వినండిరా. ప్రియురాలూ కాదు? వ కాదూకాదు. నిన్నరాత్రి యింటి కెళ్లేప్పటికి..."

"వాకిట్లో యింత డబ్బుమాట..."

"పోతున్నాను—"

అని నారాయణ లేచాడు. కేశవరావు అతన్ని బలవంతాన కూచో బెట్టి "అసలు సంగతేమిటో చెప్పకుండా వాణ్ణి ఆపి, మీ మనస్సుల్లో కోరిక లన్నీ వాడికిరుద్దితే ఎట్లా?...కూచోరా యీ వెధవలతో నీకెందుకు ?... ఊ ఏమన్నావూ—నిన్న రాత్రి నువ్వింటి కెళ్లేప్పటికి?" అన్నాడు కేశవరావు.

"ముందు చెయ్యివోదులు. ఎముకలు విరుగుతున్నయ్...వెళ్ళే ప్పటికి మా ఆవిడవొచ్చింది పుట్టింటినుంచి" అన్నాడు నారాయణ.

"చలికాలం—బతికిపొయ్యావు నారాయణా! ఇంక దుప్పటి అవసరం లేకుండా"

"అదిసరే! గుడ్డ లెక్కడివిరా అంటే మా ఆవిడ పుట్టింటినుంచి వొచ్చింది అంటావేం? నీ భార్యవొస్తే నీకుసుఖం, నాకేం? పోనీ భార్యలేని వాణ్నిగదా అని కనికరిస్తావా యేమన్నానా నన్ను? ఈ సంగతిచెప్పి అసలు సంగతి దాచుదామని చూస్తున్నావల్లేవుంది. ఒరేయ్..." అని జగన్నాథం అరిచాడు.

"నీకు భార్యలేకపోతే నారాయణేం చేస్తాడు? వాడు వుపయోగపడే వాడు కాదాయె. వాడి భార్యేమో, వాడికితప్ప రొండోవాడికి దుర్భర మాయె. దానితో వాడుగనక గడుపుతున్నాడు కానీ, నాబోటివాడయితే చూసిన ప్రతిసారీ వమనం చేసుకొనేవాణ్ని" అన్నాడు రంగారావు.

"అదే మంచిపద్ధతి. ఇంకోడు ఆశించకుండా, ఆశించడనే నమ్మకంతో బతకవొచ్చు. కొవిలికూచునేకర్మ తప్పుతుంది కేయింబగళ్లు. ముఖంలో ఏముందిరా అందం! ఆ వొక్క ముఖంతప్పిస్తే......" అన్నాడు సాంబ మూర్తి సినికిల్‌గా.

"ఆగండి...యిన్నిటికీ పీడిగుడ్డలు ఎట్లా వొచ్చాయో తేలలేదు"

"అవునవును"

"చెప్పాలి"

"లేకపోతే"

"కాదు. చంపి, నీ భార్యను మళ్ళీ వివాహం చేసుకొని, సంస్కరణ వివాహంకింద పత్రికల్లో బొమ్మలు వేయించుకొంటాను" అంటున్నాడు రంగారావు.

"ఎవర్రోయ్ నీ బొమ్మలువేసేది పత్రికల్లోకి?"

అంటూ వెంకటరత్నంవొచ్చి కూర్చున్నాడు అప్పుడే. జగన్నాథం అన్ని విషయాలూ చెప్పాడు వెంకటరత్నానికి. అతడు నారాయణవేపు చూశాడు 'ఏమిటి?' అన్నట్టు.

"నా కివ్వమని మా అత్తగారు చాటుగా కొనిపంపింది నాభార్య ద్వారా" అన్నాడు నారాయణ; ఈ గుడ్డలు ఎందుకు వేసుకొచ్చానా అని విచారపడుతో.

"ఆడదాని సొమ్ముకు లోబడి..."

"ఆడదాని సొమ్ము ఏమిటి? ఈదేశంలో ఆడవాళ్ళకు ప్రత్యేకమైన సొమ్మంటూ ఏమీలేదు; అందరూ పవిత్రంగా, గొప్పగా చెప్పుకొనే ఆ మాన ధనం తప్ప—అదీ వాళ్ళసొంతంగా యిష్టంగా, వుపయోగించుకోవటానికి వీలులేదు. భర్త యిష్టపడ్డప్పుడు, అతనికి అవసరమైనప్పుడు, తనకు ఇష్టమూ, అవసరమూ వున్నా లేకపోయినాసరే, అతనికి అర్పితం చెయ్యటంతప్ప—"

"అవును. ఆ సొమ్మయినా ఏమొగవాడో ఆమె కివ్వకపోతేకి?"

"ఇంకే మొగవాడు? ఆమె భర్తేగదా?"

"నమ్మక మేముందిలే ఆమాట గట్టిగా అనేందుకు... మొగవాడే యివ్వాలిగనక, నారాయణ ఆడదానిసొమ్ముకు లోబడ్డాడని అనటం అవివేకం"

నారాయణ పైకి సంతోషం చూపెడుతున్నా, లోపల బాగా ఇబ్బంది పడుతూనేవున్నాడు. ఈ అనుకొన్నవన్నీ తననిగురించి కాకుండా ఇంకో డివి అయితే, అందరితోబాటు అతనూ వాళ్ళ ఆనందాన్ని పంచుకొని వుండేవాడే.

"ఒకసారి ఏం జరిగిందంటే!" అన్నాడు వెంకటరత్నం, వొత్తుగా పూసిన పిచ్చికుసంపూలవేపు చూస్తూ. అందరూ అతనివేపు తిరిగారు, నారాయణతోసహా. అతను లోపల సంతోషపడ్డాడు—సంభాషణ తనమీదినుంచి యింకోదానిమీదకు మళ్ళినందుకు.

"నారాయణ అన్నమాటలు విన్నతరవాత నాకు జ్ఞాపకమొచ్చింది ఈ సంగతి. పది సంవత్సరాల కిందటి సంగతి. అప్పుడు నేను చెల్లారాం షాపులో యాభైరెండు రూపాయల పదకొండణాల గుమాస్తాని. రెండో సమర్తకాకుండానే, కార్యంచేసుకునిమాఆవిణ్ని కాపరానికి తెచ్చుకొన్నాను.

ండిపెట్టేవాళ్లు ఎవరూలేరని, హోటల్ అన్నం పడదనీ చెప్పి మా
మతో..."

అంటున్నాడు వెంకటరత్నం.

"ఛీ, నీబతుకు తగలెయ్య. అన్నం వొండేందుకు లేరనటాఁ? నువ్వు ర్యను తెచ్చుకుంది. అందుకేనా పెళ్ళి చేసుకొందిగూడా నువ్వు?" అని ంతి తెచ్చుకోనేందుకు, ఓక్కరించుకొంటున్నాడు జగన్నాథం.

"ముయ్‌వోయ్ బొద్దింకా! పైకి అట్లా అన్నానన్నమాటేగానీ, లు రాత్రిళ్ళు...ఆవిషయం పైకి అంటే సభ్యతగా వుండదని ఈ వొంక ప్పాను".

"మీ మామ నమ్మాడా? వూరికే అన్నం వండించుకోవటమూ, అన్నం ట్టించుకోవటమూవరకేనంటే?"

"ఆయనకూ తెలుసు నాకూ తెలుసు నా భార్యకూ తెలుసు; ఆవొండట నేది అన్నమే గాక, పిల్లల్నిగూడానని. కానీ పైకి అట్లా అనకతప్పదు ర్యాదకు గాను"

" 'మర్యాద' అంటే సహజమైన వ్యక్తిత్వాలనూ, సహజమైన స్వభా లనూ అణచుకొని అవే మీ తమలోలేనట్లు పైకి దొంగనటన అభినయించ మే అయితే ఆ మర్యాదకంటే నీచమూ, దుర్మార్గమూ, మహాపాపమూ కేముంది ప్రపంచంలో?" అన్నాడు సాంబమూర్తి.

"...అవునా? అది కాపరానికొచ్చిన చాలారోజులకు నన్ను ఓ కోరిక రింది" అన్నాడు వెంకటరత్నం.

"అది నువ్వు తీర్చావు. అందుకు నీ భార్య అపరిమితంగా సంతోష ంగితస్వాంతయై, ఉష్ణోదకముతో భవచ్ఛరీరంబును ప్రక్షాళించి ధవళవస ంబుల ధరింపజేసి తానును రోల్డుగోల్డాభరణ భూషితాంగియై, ఆ రాత్రి ు ముంజువాసనలు పిసాళించు మురికి తల్పంబున ఆనందాంబుధి నోలలాడించి ుండనోపు. కాదేని, నీ యిచ్ఛానుసారంబు......భవన్నేత్రి కమలంబు ు తన అనాచ్ఛాదిత......దర్శనం బిప్పించి యుండనోపు......
రేయ్, యెందుకురా ఈచవటకబుర్లు? వీడిభార్య ఏమిటోకోర్కె కోరిందట. ి ఈ వెధవేమో..."

అని ఆగిపోయినాడు రంగారావు.

"ఊఁ అగావేం? అదిగూడా నువ్వేచెప్పు?" అన్నాడు వెంకటరత్నం.

"ఏం చెబుతాడు వాడిపిండం! ఆ తరవాత ఆకోరిక నువ్వు తీర్చావో లేదో ఎవరికీ తెలీదుగా!" అన్నాడు జగన్నాథం.

"ఇన్నిటికీ ఆ 'కోర్కె' ఏమిటో తేలనేలేదు" అన్నాడు నారాయణ.

"ఏదీ? నన్ను తేల్చనిస్తేనా?"

కాసేపు అందరూ మెదలకుండా పూరుకొన్నతరవాత వెంకటరత్నం తిరిగి చెప్పటం ప్రారంభించాడు.

"దానికి సిల్కుచీర కావాలిట బంగారు పువ్వుల్తో. నా జీతమేమో యిందాకనే చెబితిని. అది తిండికీ, గుడ్డకూ అంతంతమాత్రంగా వున్నది. ఇక విలవచీరెలు ఏంకొనేది? దేంతో కొనేది?"

"ఇన్నిటికీ కొన్నావా లేదా?"

"నీ కెందుకా తొందర—కొనకపోతే నువ్వేదో కొని, ఆవిడకు యివ్వటానికి సిద్ధపడ్డట్టు ధ్వని తెప్పించుకొంటూ గొంతులోకి!" అని అడ్డుపడ్డాడు సాంబమూర్తి.

"సాంతం వినండి. పోనీగదా ఓ చీర తెద్దామని ప్రయత్నించాను—కొద్ది ఖరీదులో వుంటుందేమోనని. దాన్ని అడిగితే ఖరీదు తనకు తెలియదన్నది. పోనీ చీరన్నా చూపించమన్నాను. రెండురోజుల ప్రయత్నం తరవాత, ఓరోజు సాయంత్రం నేను నీళ్ళు పోసుకుంటూంటే—"

"గుడ్డ కట్టుకునేనా?"

"తంతాన్రోయ్. పోసుకుంటుంటే, మా ఆవిడ అమాంతం వచ్చి నా రెక్కపట్టుకు లాక్కుపోతున్నది.

"ఎక్కడికి?" అన్నాను.

"తొరగా రండి" అన్నది విపరీతమయిన సంతోషంవల్ల రొప్పుతో.

"వొస్తాను. అట్లా లాగబోకు. ...వొళ్లు తుడుచుకోనివ్వు" అంటున్నాను నేను.

"తరవాత అవన్నీ. ఫరవాలేదు, రండి; ఆలస్యమయితే ఆమె మళ్ళీ కనిపించదు" అంటూ నన్ను రెక్కపట్టుకుని వరండాలోనికి లాక్కువచ్చింది.

"ఏమిటిది?"

"అటు చూడండి. అటు అటు"

"చూశాను. ఏముంది?"

"ఆమె ఎఱ్ఱగా, బొద్దుగా ఆవాకిట్లో తాంబూలం నములుతో..."

"అదా? నీలవేణి... వేశ్య" అన్నాను సంస్కృతపదం వుపయోగించి— బోగంది' అనటం అమర్యాదా, బూతూ కనక అనేవాళ్ళకూ, అనిపించుకొనే వాళ్ళకూ ఆ పదం నీచత్వాన్ని అంటగడుతుంది గనక.

"ఎందుకు ఆమెను నేను చూడటం?" అన్నాను.

"ఆమెను కాదు"

"మరి ఆమె నేగదా నువ్వు చూడమని తెచ్చింది నన్ను?"

"కాదు. ఆమె కట్టుకొన్న చీరెను. ఎంతబాగుంది ఆ చీరె!" అని నే నున్నానన్న విషయంగూడా మరిచిపోయి చొంగలు కారుస్తున్నది మా ఆవిడ.

"అబ్బో! నువ్వంటే చొంగలు కార్చగూడదు గావును... పురుష హంకారం!" అన్నాడు సాంబమూర్తి.

"వోరేయి ఆపుతారా మీ వాగుడు, లేక నోట్లో గుడ్డలు కుక్క-ంటారా?" అన్నాడు రంగారావు.

"ఆ కుక్కేది కొస్త, గుండ్రంగాచుట్టి కుక్క్-. సంతోషిస్తాను" న్నాడు సాంబయ్య.

"ఈ గొడవసరే! తరవాత ఏం జరిగిందిరా వెంకటరత్నమూ?" అని రాయణ, సాంబమూర్తి దగ్గర సిగరెట్టుఅందుకుని కాలుస్తూ అన్నాడు.

"అట్లా చొంగలు కారుస్తున్న దన్నానా మా ఆవిడ..." అని ప్రారంభించాడు వెంకటరత్నం "కాసేపు దాన్ని ఆ ఆనందం పడనిచ్చి తర వాత అడిగాను, ఏమిటని— అసలు సంగతి తెలియకకాదు— అప్పుడు ఏ నాలో తెలీక".

"మొన్న మీతో చెప్పింది నేను అటువంటి చీరెను గురించే. అదే చ్చిపెట్టండి నాకు. అటువంటిదే, అదేరంగు, అదేఅంచు. అవే పూలు న్నది"

"అది నీ కెందుకే?" అన్నాను ఆశ్చర్యం నటించి.

"కట్టుకోవటాని..."

"సరే. చింపేందుకు కాదు. ఆ రకం సంగతి నే నసేది."

"నాకు బాగుంది"

"అది కులట. శరీరం అమ్ముకొని బతికేది. మొగవాళ్ళని ఆకర్షించేందుకు, అటువంటి మెరపుల గుడ్డలు వేసుకుంటారు వాళ్లు. నీ కెందుకు అది?" అన్నాను.

"నేను మాత్రం ఆకర్షించవొద్దా మిమ్మల్ని?"

వొద్దని ఎట్లాఅనను? కావాలసి ఎన్నిసార్లు అనుకోలేదు నేను. కానీ...

"ఛీ. అటువంటి పాపపుకోర్కెలు చంపుకో. మంచి చీరెలు కోరవచ్చు. కానీ నీచులువాడేవి వొద్దు"

"మరి మంచివన్నీ నీచులే వాడుకొంటూవుంటే మనకు మిగిలేవి చెడ్డవేగా! ఆరకం చీర కట్టుకొంటేనేం, ఏం వొస్తుంది?"

"నిన్నూ దానికిమల్లే నే చూస్తారు. ఏమీ గౌరవంవుండదు నీకు".

"అటువంటి చీరె కట్టుకొంటేనే పొయ్యే గౌరవం, అదేం గౌరవం? అంత దుర్బలమయిన గౌరవాలు యెంతకాల ముంటాయి?"

ఈ వాదనకు తట్టుకోవట మెట్లాగో తెలీక వొళ్ళు తుడుచుకొనేందుకని తప్పించుకొన్నాను."

"ఇంతసేపటిదాకా నీవొళ్లు ఆరనేలేదుట్రా?" అన్నాడు జగన్నాథం.

"ఆగండి. అరిచావంటే నోట్లో..."

"హతోస్మి"

"తరవాత మాఆవిడ ఆచీరెనుగురించి సనగటం ప్రారంభించింది. దానికి ఆ చీరెమీద అసహ్యం కలిగించేందుకు ప్రయత్నించాను. కానీ దానికి కలగటల్లేదు సరిగదా, క్షణక్షణానికీ, ఆపేక్ష పెరగజొచ్చింది.

"తీసుకురాలే ననరాదూ. ఇన్ని దొంగకూతలు కుయ్యకపోతే" అన్నది వొకనాడు.

"ఎట్లా తేను? అడిగనక, సిగ్గూ, భిడియమూ, నీతీ లేనిదిగనక ఏ మొగవాడికో, ఒకటి రెండు గంటలు, ఒకరాత్రి శరీరం వొప్పగించితే, చీర తెచ్చుకొంటుంది, ఎంత విలవదయినా. సంసారులకు ఎట్లా వొస్తాయి?" అన్నాను.

అవును. రావు, ఎప్పటికీ, ఈసంసారాలు చేసేవాళ్ళకు; వొక్క చీరె ఏమిటి. ఏవీరావు. ఒకరాత్రి ఏ రెండు మూడుగంటల శ్రమతోనో అది సుఖంగా యిష్టంతో బతుకుతున్నది. యిష్టమొచ్చిన తిండితో, గుడ్డలో, సొమ్ముతో రాత్రికి పన్నెండు గంటలూ, సంవత్సరంలో అన్నిరాత్రులూ

ఏదో ప్రతినెలా, తప్పనిసరిగా అడ్డంవొచ్చే ఆ నాలుగురోజులూ తప్ప— మీతో శ్రమపడుతున్నా, దానికిమల్లే కట్టుకొనేందుకు చీరెకు గతిలేదు. ఎందుకు యింకా పొగుడుకోవటం మన సంసారాలను గురించి? అన్నది మా ఆవిడ.

"ఆహాహా! వరహాలకు ఎత్తుకెత్తయిన మాటలురా నీ భార్యవి. నువ్వుగనక ఇంకా ఆవిణ్ని భార్యగా నీ మొఖంచూస్తో, కడుపుచూస్తో వుండ యని అట్టిపెట్టుకొన్నావు గానీ, నే నయితే, చక్కగా ఇంటింటికీ తిరిగి ఈ విషయం ప్రతి స్త్రీతోనూ చెప్పిరమ్మని పంపించేవాణ్ని అన్నాడు మన్నారు ఇంతసేపూ మెదలకుండా పూరుకొన్నవాడల్లా.

ఆపండి. ఆపండి. తరువాత ఏమయిందిరా వెంకూ?"అన్నాడు రంగా రావు, గట్టిగా తొడను మెలిపెట్టి. మన్నారు కుయ్యో మని వొక నక్క హతవేసి కాసేపు గోలచేసిన తరువాత వెంకటరత్నం తిరిగి ప్రారంభించాడు.

"అప్పట్నుంచీ మన అదృష్టం వెనక్కు తిరిగిందనుకోండి. మెషిన్ లాగా అన్నం వొండుతుంది, పెడుతుంది. ఇంక సంబంధాలే లేవు మాఇద్దరి మధ్యా. పొద్దుకూకంగానే 'తలనొప్పి' అని అది ఇంకోమంచం వేసుకొని పడుకొంటుంది. ఎన్ని శొంఠికొమ్ములు రాసినా, ఎన్ని జామాయిల్సు రాసినా తగ్గలేదు. దాని తలజబ్బు ఎట్లాభరించను రాత్రులు వొంటరిగా ఆ పక్క మీద నేను. నిద్రపట్టదు. దానికీ పట్టేదికాదు. అది నిజంగా బబ్బుకాదని తెలుసుకొన్నాను కొద్దిరోజులకు. తన కోర్కెను సాధించుకొనేందుకు అది నామీద సెక్సువల్ స్ట్రైయిక్ ప్రకటించింది.

"నేనూ మొదట్లో పళ్ళుబిగబట్టి చూశానుగాని అసంభవమయిపోయింది. ప్రతిరోజూ, తృప్తిగా వాడుకొనే అన్ని అవయవాలనూ, అది నాముందు స్వేచ్ఛగా విన్యసింపచేస్తున్నా వాటిని ముట్టుకొనేఅర్హతను పోగొట్టుకొన్నాను...అప్పటికీ భరించలేక, వొకనాడు వొక రాత్రివేళ దాన్ని బ్రతిమాలుకొన్నాను. దణ్ణంగూడా పెట్టినట్లే గుర్తువుంది...ఒరేయ్ నవ్వకండిరా అధవాయలూ!...కానీ అది వినదు. కాళ్లు రెండు కుంచించుకొని ముడుచుకొని పడుకొంది. ఇక లాభంలేదని, కాస్తబలం వుపయోగించేసరికి "పెద్దగా అరుస్తాను, అప్పటికీ మానుకోకపోతే, వాకిట్లోకిపోయి కొట్టారని కేకలు పెడతాను" అన్నది మా ఆవిడ.

"ఏం చెయ్యను? రోజూ యింట్లో పడే యీ బాధకంటే ఎక్కడో అప్పుచేసి వాడిచేతనే బాధపడటం మంచిదిగా కనిపించింది. తప్పనిసరిగా కొద్దిరోజుల్లో తెస్తానని ప్రమాణంచేశాను.

"నిజంగా?" అన్నది మా ఆవిడ.

"ఁ"

"నమ్మను. మీ పబ్బం గడుపుకోనేందుకు ఎన్ని బొంకులయినా బొంకుతారు. ఎన్ని ప్రమాణాలయినా చేస్తారు. దణ్ణం పెడతారు. కాళ్ళుగూడా పట్టుకుంటారు. అసలు మీ మొగజాతే అటువంటిదీ!" అన్నది మా ఆవిడ.

"అందరి పురుషుల తరఫునా తల వొంచుకొన్నాను" అని ఆగాడు వెంకటరత్నం.

"గొప్ప రసకంధాయంలో కొచ్చింది కథ. యేమైంది తరవాత?" అన్నాడు రంగారావు.

"ఆరాత్రి ఆమాట నే ననటంతో దానిజబ్బు చప్పున తగ్గిపోయిం వెంటనేవొచ్చి నా చొక్కామీద, జుట్టుమీద, ఆఫీసు పనిమీదా శ్రద్ధ ప్ర టించి నన్ను తనే కావిలించుకొని...తప్పిపోయిన అన్నిరోజుల సౌఖ్యము ఆనాడే ఆరాత్రే నాకు తిరిగి ప్రసాదించింది."

"చీర తెచ్చావా?"

"వీడు తెస్తాడుట్రా! ఏదో ఆ రాత్రి కక్కుర్తి వెళ్ళమార్చుకో టానికి..."

"ఛా. ఛా. వెంటనే తేవటానికి పడలేదనుకోండి..." అన్నా వెంకటరత్నం, చిన్న దగ్గుదగ్గి. "యెందరోన్నో అడిగి లేదనిపించుకొని, విది పించుకొని, నానాగడ్డు కుడుచుకొని పదిరోజులకు డెబ్భయ్ రూపాయ పెట్టి కొన్నాను అటువంటిదే. అదే పూలు, అదేరంగు అదే అంచు చీరెను..."

"ధీరుడువి. ఎట్లాగయితేనేం పెళ్లాం అడిగినచీరెను తెచ్చావు. గొప్పరా అది? స్త్రీ కోసం, నీతిని, మర్యాదను, మతాన్ని, డబ్బును, బ వుల్ని రాజ్యాలనే త్యజించిన ధీరులముముందు—ఎందుకురా మనమూ,

...ోగాలూ; బొద్దింకముఖం భార్యలు మెచ్చుకోవటానికి తప్ప—పనికొస్తామా
...నం ?'' అన్నాడు మన్నారు.

"కానీ ఆ తృప్తయినా నాకు దక్కలేదు. నా చేతిమీదుగా దానికి
...రె అందివ్వలేకపోయినాను..."

కొన్నా నన్నావు గదుట్రా!"

కొన్నాను. అయితే ఏం లాభం? అది దానికి చేర్చలేకపోయినాను

"ఏమయింది?

రాత్రి పదిగంటలు దాటివుంటుంది. అప్పుడు కొన్నాను ఆచీరెను.
...ంకా యితర చిల్లరసామానులూ, అవీ కొని సంచిలోసర్ది చీరెను సంచిపైన
...ట్టి యింటి కొస్తున్నాను. యుద్ధంరోజులు. దీపాలులేవు. చీకటి. రోడ్ల
...ీద జనంలేరు; అక్కడక్కడ గుర్రపుబండ్లు, వాటిని తోలేవాళ్ళు తప్ప.
పెద్దరోడ్డుదాటి సందు మలుపు తిరిగానో లేదో ఎవరో నన్ను గట్టిగాపట్టు
...న్నారు. నానోరు మూశారు. గొంతు నొక్కుతున్నారు."

"వా డెవడ్రా! నిన్ను దోచేందుకువొచ్చాడు, దౌర్భాగ్యుడు.

అని సానుభూతి చూపించాడు జగన్నాథం.

"ఎవడోకాదు. అతన్ని అవ్వేళ సాయంత్రంనుంచీ చూస్తూనే
...వున్నాను. నా వెంటవెంటనే తిరుగుతున్నాడు. అనుమానమే రాలేదు అతని
...ీద నాకు.

"ఎట్లా వొస్తుంది? అనుమానమనేది అసలు మనస్సులో వుంటేనేగానీ
...దటివాళ్లలో అది వున్నదని కనుక్కోలేము. అనుమానమేలేని హృదయా
...లకు ఏవ్యక్తిలో ఎప్పుడూ ఏ అనుమానమూ కనిపించదు అన్నాడు
...ాంబమూర్తి.

చివరికి చీరె కొనేప్పుడుగూడా అతను నాపక్కనే వున్నాడు.
...ఆ చీరే కొనమని ప్రోత్సహించాడు గూడా నన్ను. ఆఖరికి ఆ వీధిమలుపు
...చీకట్లో, ఎవరూలేని సమయంలో నాగొంతు పిసికి...మొఖంమీద గుద్ది...
...కళ్ళు తెరిచి చూశాను ఎంతసేపటికో..."

"ఆసంచి తీసుకొని, జేబుల్లోవి లాక్కొనిపోయి వుంటాడు అన్నాడు
...రంగారావు.

అదేం కాదు

మరి?...

అన్నీ అట్లాగే వున్నాయి. వొక్క ఆ చీర తప్ప"

ఆశ్చర్యం!!

"హా డెంత నీతివంతుడు !!

అని అభినందించాడు సాంబమూర్తి.

వాడి భార్యగూడా వాణ్ని అటువంటిచీరె తెమ్మని వేధించివుంటుంది. మనవాడికి యిచ్చేవాళ్ళున్నారు గనక అప్పుచేసి చీరె కొనితెచ్చాడు. వాడికి ఆ పరపతిగూడా లేదుగావును; దొంగిలించి తీసికెళ్ళాడు. అవును ఒక దొంగతన మేమిటి ? ఏ స్థితికయినా మనిషిని తీసుకుపోగలిగిన గొప్పశక్తి స్త్రీలో వున్నది అన్నాడు మన్నారు.

తరవాతనయినా నీభార్యకు ఆచీరె కొనిచ్చావా ? అన్నాడు జగన్నాథం.

లేదు. మళ్ళీ ఎక్కడయినా అప్పుతెచ్చి తెద్దామనుకొంటున్నాను... ఒకరోజున నేను యింటి కొచ్చేటప్పటికి—"

ఏమయింది ?

'నీ భార్యకు మళ్ళీ తలనొప్పి'

అన్నం వండకుండా...

"అబ్బే కానేకాదు—చక్కగా ఆ పువ్వుల సిల్కు జరీచీరె కట్టుకొని వాకిట్లో నిలవబడివుంది."

'ఎక్కడిదిరా అదీ? అన్నాడు రంగారావు ఆశ్చర్యపోయి.

"అదే నాకు తెలీక మా ఆవిణ్ని అడిగాను.

'ఏమన్నది? అన్నాడు ఇన్నరెస్టుగా నోరు తెరచి.

"మిమ్మల్ని అడిగి అడిగి నోరు నొప్పెట్టింది. సిగ్గులేకుండా యింకా రేమని అడగను మిమ్మల్ని! మానాన్నకు మొన్న వుత్తరంరాశాను. ఇందాక వాళ్ళ సుబ్బయ్యబాబాయి వొస్తుంటే యిచ్చి పంపించాడు. చూడండి. ఎంత బాగుందో! కాదూ?" అన్నది మా ఆవిడ సంతోషంతో, రెండు చేతులూ, నాభుజాలమీద వేసి, నన్ను ఆనుకొని దగ్గిరగా, తనముఖాన్ని నా ముఖానికి ఆనించింది.

ఆదృష్టమంటే నీదేరా వెంకటరత్నం! కానీ ఖర్చులేకుండా నే-చీర యిచ్చినప్పుడు వొచ్చే సంతోషంయావత్తూ అనుభవించ గలిగావు. సొమ్ము మా మామది. ఆనందం నీది"

అన్నాడు రంగారావు, వెంకటరత్నం తొడమీదచరిచి.

"కాదు. ఆ సొమ్ముగూడా నాదే! ఆ చీర నేనుకొన్నదే. మూల మీద కాగితం, యింకోమూల కొస్త జరీ వెలసిపోవటం—యివన్నీ నాకు జ్ఞాగాగుర్తు. కొస్త చవకకోసం ఆశపడి దాన్ని తీసుకొన్నాను. అది వాళ్ళనాన్న పంపలేదు" అన్నాడు వెంకటరత్నం.

"నువ్వు కొన్నది—వా డెవడో నీగొంతు పిసికి...అన్నావుగా..."

"నిజం"

"మళ్ళీ అదే నీభార్య దగ్గిరికి...?"

"అవును"

"ఎట్లా? ఎట్లా?"

"తెలీదా?...ఇంకా తెలీలేదా?"

"ఓ !!!" అని నవ్వారు మిత్రులు.

—o—